RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి207 పేజీలు 04 మంగళవారం13 జనవరి2026



# స్కూల్స్ విద్యార్థుల కోసం కొత్త పథకం

మన సాక్షి గొంతుక డెస్క్ విద్యార్థులకు సీఎం రేవంత్ శుభవార్త అందించారు. ప్రభుత్వ స్కూల్స్ విద్యార్థుల కోసం మరో కొత్త పథకాన్ని ప్రకటించారు.స్కూల్ పిల్లలకు అందించే కిట్‌లో 22 రకాల వస్తువులు ఉంటాయి. విద్యార్థులకు ఉపయోగపడే యూనిఫామ్, షూస్, బ్యాగ్, బుక్స్, బెల్ట్, టై, పెన్నులు, పెన్సిళ్లు, ఎరేజర్, షార్ట్‌నర్, వాటర్ బాటిల్ వంటివి ఉంటాయి. వీటన్నింటిని కిట్‌లో చేర్చాలని రేవంత్ ఆదేశించారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ స్కూళ్లల్లో చేరే ప్రతీ విద్యార్థికి ఈ కిట్ ఉచితంగా అందించనున్నారు. దీని వల్ల విద్యార్థులు సొంతగా నోట్ బుక్స్, బ్యాగులు వంటివి కొనుగోలు చేయల్సిన అవసరం ఉండదు



# కొండెక్కిన కోడి.. ఆకాశాన్నంటిన ధర

**మన సాక్షి గొంతుక డెస్క్** తెలంగాణలో చికెన్ ధరలు పెరిగాయి. హైదరాబాద్‌లో స్కిన్‌లెస్ చికెన్ రికార్డు స్థాయికి చేరుకుంది. హైదరాబాద్ చికెన్ మార్కెట్లలో స్కిన్ లెస్ చికెన్ ధర కిలో 310 నుంచి 320 రూపాయల వరకూ అమ్ముతున్నారు.చలి కాలంలో ఇదే ఎక్కువ రేటు అని వ్యాపారులు చెప్పుకొచ్చారు. మటన్ ధర కూడా కిలో 8 వందల రూపాయల నుంచి 9 వందల వరకూ అమ్ముతున్నారు.కొద్ది రోజుల కిందటి వరకు రూ.240 వరకు పలికిన కిలో చికెన్ ధర.. ఇప్పుడు రూ.280 నుంచి రూ.320 వరకు పలుకుతోంది. లైవ్ కోడి రేటు రూ.170 వరకు ఉంది. సంక్రాంతి పండుగ, ఆ తర్వాత మేడారం జాతర ఉండటంతో చికెన్?కు డిమాండ్ ఉంటుందని, దీంతో రేట్ మరింత పెరిగే అవకాశం ఉందని, లేదంటే ఇదే రేటు స్థిరంగా ఉండొచ్చని చికెన్ షాపు నిర్వాహకులు చెబుతున్నారు



# భారతీయులకు జర్మనీ గుడ్ న్యూస్

మన సాక్షి గొంతుక డెస్క్ భారతీయులకు జర్మనీ గుడ్ న్యూస్ చెప్పింది. భారత్ పాస్ పోర్టు కలిగిన వారు జర్మనీ విమానాశ్రయాల గుండా వీసా రహిత ట్రాన్సిట్ సదుపాయాన్ని జర్మనీ ప్రకటించింది.ఇకపై భారత పాస్‌పోర్ట్ కలిగిన వారు జర్మనీ విమానాశ్రయాల ద్వారా ఇతర దేశాలకు వెళ్లేటప్పుడు ఎటువంటి 'ట్రాన్సిట్ వీసా' అవసరం లేదని జర్మనీ స్పష్టం చేసింది

# పండుగ వేళ పెరిగిన లిక్కర్ రేట్లు

మన సాక్షి గొంతుక డెస్క్ సంక్రాంతి పండుగ సమయంలో ఆంధ్రప్రదేశ్‌లో మద్యం ప్రియులకు షాక్ తగిలింది. రాష్ట్ర ప్రభుత్వం మద్యం ధరలను పెంచుతూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.తాజా నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా లిక్కర్ ధరలు పెరిగాయి. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం, రూ.99 ఎంఆర్‌పీ ఉన్న మద్యం బాటిళ్లను మినహాయించి మిగిలిన అన్ని రకాల మద్యం ఉత్పత్తులపై ఒక్కో బాటిల్‌కు రూ.10 చొప్పున ధర పెంచారు.

# ముంబైకి వస్తే నా కాళ్లు నరికేస్తారా

మన సాక్షి గొంతుక డెస్క్ ముంబైలో శివసేన-ఎంఎన్ఎస్ ర్యాలీలో అన్నామలైని ఎగతాళి చేస్తూ ఠాక్రేలు బెదిరించే వ్యాఖ్యలు చేశారు. దీనిపై స్పందిస్తూ, "నన్ను బెదిరించడానికి ఆదిత్య థకరే మరియు రాజ్ థకరే ఎవరు?" అని ఆయన అన్నారు, రైతు కొడుకుగా ఉన్నందుకు తాను గర్విస్తున్నానని మరియు రాజకీయ బెదిరింపులకు భయపడనని అన్నామలై అన్నారు. "నేను ముంబైకి వస్తే నా కాళ్ళు నరికివేస్తామని కొందరు రాశారు. నేను ముంబైకి వస్తాను. నా కాళ్ళు నరికివేయడానికి ప్రయత్నించండి. అలాంటి బెదిరింపులకు నేను భయపడి ఉంటే, నేను నా గ్రామంలోనే ఉండేవాడిని" అని ఆయన అన్నారు.



# అక్రమార్కుల భరతం పడతాం




మన సాక్షి గొంతుక డెస్క్ పేదలకు గతంలో ఇచ్చిన భూములతోపాటు ప్రభుత్వ భూములను పరిరక్షిస్తామని, ఈవిషయంలో ఉక్కుపాదంతో అక్రమాలను అణచివేస్తామనిరాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ప్రతిపక్షాలతో విమర్శించుకునే పరిస్థితి రాకుండా పేదల పక్షాన ప్రభుత్వం పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఒకప్పుడు పేదలకు పంపిణీ చేసిన భూములను, అసైన్డ్ భూములను ఒక వేళ ప్రభుత్వం తీసుకోవాలనుకున్నా వారికి తగిన పరిహారం, ప్రత్యామ్నాయ స్థలం మంజూరు వంటి చర్యలు తప్పనిసరిగా ఉంటాయన్నారు.గత రెండేళ్లుగా రాష్ట్ర వ్యాప్తంగా కేవలం రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు డబ్బు చేకూర్చాలనే ఆలోచన కాకుండా పేదవారిని దృష్టిలో పెట్టుకొని వివిధ సంస్కరణలు తెచ్చామని మంత్రి తెలిపారు. పేదలకు గతంలో ఇచ్చిన భూములతోపాటు ప్రభుత్వ భూములను పరిరక్షిస్తామని, ఈవిషయంలో ఉక్కుపాదంతో అక్రమాలను అణచివేస్తామని వెల్లడించారు.ప్రతిపక్షాలతో విమర్శించుకునే పరిస్థితి రాకుండా పేదల పక్షాన ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

మన సాక్షి
గొంతుక
మంగళవారం13 జనవరి2026

# మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలి



స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 12, (మనసాక్షి గొంతుక) : రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపునిచ్చారు. సోమవారం స్టేషన్ ఘన్‌పూర్ పట్టణ కేంద్రంలో 7 కోట్ల రూపాయలతో పలు కాలనీలలో చేపట్టనున్న సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య, జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషాతో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ స్టేషన్ ఘన్‌పూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి 50కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసిందని అన్నారు. 7కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకున్నామని, మరో 11కోట్ల పనులకు వారం రోజుల్లో శంకుస్థాపన చేసుకుంటామని తెలిపారు. 11కోట్ల పనులలో లైబ్రరీ, మున్సిపాలిటీ కార్యాలయం, ఇంటిగ్రెటెడ్ మార్కెట్ వంటి పనులు ఉన్నాయని వివరించారు. మున్సిపాలిటీకి మంజూరు అయిన 50కోట్ల పనులను సంవత్సరంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గానికి మరో 3,500 ఇందిరమ్మ ఇండ్లు రానున్నాయని అందులో మున్సిపాలిటీలోని 18వార్డులకు వార్డుకు 25చొప్పున మొత్తం 450 ఇందిరమ్మ ఇండ్లను స్టేషన్ ఘన్‌పూర్ మున్సిపాలిటీకి మంజూరు చేస్తానని తెలిపారు. పనులు, పదవులు, పథకాలు అమ్ముకున్న వారు మళ్ళీ ఓట్ల కోసం వస్తున్నారని అలాంటి వాళ్ళను నమ్మితే మనం ఆగం అవుతామని సూచించారు. మున్సిపాలిటీ అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాధాకృష్ణ, ఆర్డివో డిఎస్ వెంకన్న, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ అధికారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మక్కన్ సింగ్ రాజు ఠాగూర్ సేవ సమితి చైర్మన్ మనాలి టాగూర్ జన్మదిన వేడుకలు నిర్వహించిన

## -సర్పంచ్ పాలకవర్గం మహిళలు



రామగుండం పట్టణం. మన.సాక్షి .గొంతుక అంతర్గాం మండలం మండల కేంద్రంలో సర్పంచ్ అంగోత్ రవి నాయక్ ఆధ్వర్యంలో మక్కన్ సింగ్ సేవాసమితి చైర్మన్ మనాలి టాగూర్ జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ రవి నాయక్ మాట్లాడుతూ మక్కన్ సింగ్ సేవా సమితి చైర్మన్, శాసనసభ్యులు సతీమణి మనాలి ఠాగూర్ పుట్టినరోజు పర్వదినాన్ని పురస్కరించుకొని మా గ్రామ పంచాయతీ పాలకవర్గం, గ్రామంలోని వివిధ మహిళా గ్రూపులు మహిళలు వారిపై ఉన్నటువంటి ప్రేమ అభిమానాలను దృష్టిలో ఉంచుకొని మా గ్రామానికి మా మండలానికి ఎన్నో సేవలు చేస్తున్న మక్కాన్సింగ్ రాజు ఠాగూర్, సతీమణి మనాలి ఠాగూర్ కుటుంబ సభ్యులు అందరూ కూడా చల్లగా ఉండాలని రాబోయే కాలంలో మా మండలాన్ని మా గ్రామాన్ని మరింత అభివృద్ధి చెందాలంటే రాబోయే ఎన్నికల్లో తప్పకుండా మా ముఖం రాజు ఠాగూర్ ను గెలిపించుకోవడమే ధ్యేయంగా మేమందరం పనిచేస్తామని, మీకు ఇచ్చేటువంటి పుట్టినరోజు కానుక రాబోయే కాలంలో మా అన్నను మక్కన్ సింగ్ రాజు ఠాగూర్ ను మళ్లీ ఎమ్మెల్యేగా గెలిపించుకోవడమే గెలిపిస్తామనే కానుక మీకు ఇస్తున్నామని మక్కాన్సింగ్ సేవా సమితి చైర్మన్ మనాలి టాగూర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రవి నాయక్, ఉప సర్పంచ్ ఉష, గ్రామపంచాయతీ పాలకవర్గం, గ్రామంలోని మహిళా గ్రూపులు మహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేద మహిళలకు బియ్యం పంపిణీ

గోదావరిఖని పట్టణం. మన.సాక్షి గొంతుక పాలకుర్తి మండలం వోల్లాల శ్రీ చరణ్ జన్మదినం సందర్భంగా బియ్యం పంపిణీ.... కన్నాల గ్రామపంచాయతీ ఫస్ట్ వార్డ్ మెంబర్ బుజ్జక్కఏ కాసర్ల రాజేశ్వరి పేద మహిళలకు బియ్యం పంపిణీ చేశారు.. వోల్లాల సురేష్ సునీల దంపతుల కుమారుడు శ్రీ చరణ్ ఇంకా ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి.. నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలతో ఆ భగవంతుని దీవెనలతో మరింత మందికి సేవ చేసేలా ఎదగాలని దేవి లక్ష్మీ నరసయ్య అన్నారు.. కాగా మహిళలు శ్రీ చరణ్ కు జన్మదిన లతోపాటు కృతజ్ఞతలు తెలిపారు..

## కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన బీజేపీ నాయకులు.



మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్చింతకాని మండల అధ్యక్షులు కొండా గోపి బిజెపి కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రివర్యులు కిషన్ రెడ్డిని కలిసి చింతకాని మండలంలో బిజెపి కార్యకర్తలు పలు సమస్యలపై కలవడం జరిగింది.వెంటనే స్పందించి ఆ పనులను కిషన్ రెడ్డి వారి వ్యక్తిగత సిబ్బందికి చెప్పి ఆ పనులను పూర్తి అయ్యేల వివరించడం జరిగింది.అలాగే బిజెపి పార్టీ బలోపితం కోసం కృషి చేయాలని వారు సూచన చేసారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పామర్తి శ్రీను,యువమోర్చ నాయకులు సత్తెనపల్లి గోపి,గోదాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలన్న జిల్లా కలెక్టర్



మెదక్ జిల్లా ప్రతినిధి మనసాక్షి జనవరి12 పెద్ద శంకరంపేట మండలంలో రైతు వేదికలో ప్రజావాణి కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ ముందుగా స్వామి వివేకానంద జయంతి సందర్భంగా యువజన ఉత్సవ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులతో కలిసి కలెక్టర్ పాల్గొని స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువత స్వామి వివేకానందుడిని ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన బోధనలు, దార్శనికతను స్ఫూర్తిని నింపుకోవాలని తెలిపారు.విద్యార్థి దశ నుండి క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా యువతీ యువకుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ పెరుగుతాయని కలెక్టర్ అన్నారు.జాతీయ సమైక్యత, మత సామరస్యం, సోదరభావం వంటి వివేకానందుడి ఆశయాలను యువతలో ప్రచారం చేయాలన్నారు.యువతలోని ప్రతిభను వెలికితీసి, వారిలో మానవత్వానికి సేవ చేయాలనే స్ఫూర్తిని నింపాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో, షాకీర్ మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు





## ఆదర్శ అంగన్వాడి కేంద్రంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు- టీచర్ పెండ్యాల విమల

(రామగుండం .పట్టణం) మన.సాక్షి .గొంతుక టీచర్ పెండ్యాల విమల,ఆయా లక్ష్మి మనాలి ఠాగూర్, సర్పంచ్ మగ్గిడి స్వరూప ను శాలువలతో సన్మానించారు పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం ముర్ ముర్ ఆదర్శ అంగన్వాడి కేంద్రంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు టీచర్ పెండ్యాల విమల నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ సతీమణి మనలి ఠాగూర్, సర్పంచ్ మగిడి స్వరూప- శ్రీనివాస్ హాజరై టీచర్ పెండ్యాల విమల సంక్రాంతి పండ గను పిల్లలతో హరిదాసు వేషధారణతో, బడబడ రేణిగుంట పళ్ళు పోసి, బొమ్మల కొలువు, భోగిమంటలు, ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ పోటీలలో పాల్గొన్న చిన్నారులకు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ సతీమణి మనాలి ఠా గూర్, గ్రామ సర్పంచ్ మగ్గిడి స్వరూప- శ్రీనివాస్ ల చేత బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. అనంతరం అంగన్వాడి టీచర్ పెండ్యాల విమల ఆయాలక్ష్మి మక్కాన్సింగ్ సేవా సమితి చైర్మన్ మనాలి ఠాగూర్, గ్రామ సర్పంచి మగ్గిడి స్వరూప- శ్రీనివాస్ లను శాలువలతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీచర్ పెండాల విమల, సర్పంచ్ మగ్గిడి స్వరూప-శ్రీనివాస్, మక్కాన్సింగ్ సేవా సమితి చైర్మన్ మనాలి ఠాగూర్,ఆయా లక్ష్మి, ఆశా వర్కర్లు, ఏఎన్ఎం లు, అన్నపూర్ణ, జ్యోతి,పుష్ప, స్రవంతి, శిరీష, కమిటీ సభ్యులు రవళి, మగ్గిడి రమ్య, స్రవంతి, లాస్య, లావణ్య, భాగ్యలక్ష్మి, గర్భిణీలు బాలింతలు, తల్లులు,ప్రీస్కూల్ పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

# అలనాటి జ్ఞాపకాల హరివిల్లు ఆత్మీయ కలయిక



మన సాక్షి/మల్యాల ప్రతినిధి, ఎన్, శ్రీనివాస్మల్యాల జడ్పీహెచ్ఎస్ (బాలుర) 2004-2005 సంవత్సరం పదవ తరగతి చదివిన మిత్రులందరు మల్యాల ఎక్స్ రోడ్ గల టీ పాయింట్ లో సోమవారం కలుసుకొన్నారు. ఆత్మీయ కలయిక చాలా సంతోషంగా ఉందన్నారు. ఎన్నేళ్లయినా, ఎక్కడున్నా చిన్ననాటి స్నేహితులను కలిస్తే వచ్చే ఆనందమే వేరన్నారు. నాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ, రోజంతా నవ్వులతో గడిపారుఈ సందర్భంగా పలువురు మిత్రులు మాట్లాడుతూ.. బిజీ లైఫ్ నుంచి కాస్త విరామం తీసుకుని ఇలా చిన్ననాటి స్నేహితులను కలుసుకోవడం మర్చిపోలేని అనుభూతిని ఇచ్చిందన్నారు.. ఈ ఆత్మీయ కలయికకు హాజరైన ప్రతి ఒక్కరికీ, దీనిని ఏర్పాటు చేసిన మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# స్వామి వివేకానంద ఆశయ సాధనకు ఏబీవీపీ కృషి...




మన సాక్షి గొంతుక న్యూస్ మంచిరియల్అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ మంచిర్యాల నగర శాఖ ఆధ్వర్యంలో స్థానిక కాలేజీ రోడ్డులోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి స్వామి వివేకనంద 163 వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ లావుడ్య అనిల్ మాట్లాడుతూ స్వామి వివేకానంద ఆశయ సాధనకు ఏబీవీపీ కృషి చేస్తుందని స్వామి వివేకానంద భారత దేశ కీర్తి ప్రతిష్టలను ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన గొప్ప మహానుభావుడు అని కొనియాడారు,రామకృష్ణ మఠాన్ని స్థాపించి భారత దేశంలో పేదరిక నిర్మూలనకు కృషి చేసిన గొప్ప మహానుభావుడని, జాతీయ యువజన దినోత్సవాన్ని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఘనంగా నిర్వహిస్తుందని స్వామి వివేకానంద మాట ఏబీవీపీ బాట అనే నినాదంతో ఏబీవీపీ పని చేస్తుందని అన్నారు. ఏబీవీపీ విద్యార్థుల్లో జాతీయ భావాలు దేశభక్తి దేశభక్తిని నింపుతూ విద్యారంగంలో పనిచేస్తుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవస్థ ప్రముఖ్ చెట్టి శ్రీనివాస్, ఏబీవీపీ మంచిర్యాల శాఖ నగర అధ్యక్షులు పెంట మహేందర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంజయ్, నగర ఉపాధ్యక్షులు ఆదిత్య, ఏబీవీపీ నాయకులు దేవేందర్ విగ్నేష్ ,తోపాటు పలువురు విద్యార్థి పరిషత్ కార్యకర్తలు పాల్గొన్నారు.

### సీపీఐ శత వసంతాల ముగింపు బహిరంగ సభను

# జయప్రదం చేయండి.




**మన సాక్షి గొంతుక..జనవరి 12.పినపాక ప్రతినిధి.. గద్దల నాగేశ్వరరావు.**అశ్వాపురం మండలం సిపిఐ కార్యాలయంలో ఎడెల్లి కమలాకర్ అధ్యక్షతన సోమవారం మండల కార్యవర్గ కౌన్సిల్ సమావేశం జరిగింది.. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి షేక్. సాబీర్ పాషా పాల్గొని మాట్లాడుతూ..పేదల కష్టాలు,కన్నీళ్లు గుర్తించేది ఎర్ర జెండానే అని అనేక పోరాటాలు, ఉద్యమాల ఫలితంగానే సిపిఐ జానాధారణ పొందుతుందని అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ప్రభుత్వాలపై పోరుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కరంకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి అవసరమైతే పోరాటాలు నిర్వహించాలని సూచించారు.నూరేళ్ల ఈ చరిత్రలో అలుపెరుగని పోరాటాలు చేసి అనునిత్యం ప్రజల గుండెల్లో ఉన్నటువంటి భారత కమ్యూనిస్టు పార్టీ దేశవ్యాప్తంగా సమరశీల పోరాటాలు నిర్వహించిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదని పోరాటాల కిల్లా గా పేరు ఉన్నటువంటి ఈ గడ్డపై దేశవ్యాప్త భారత కమ్యూనిస్టు పార్టీ నూరు వసంతాల ముగింపు సభ జరుగుతుందని ఈ సభకు వేలాదిగా గ్రామ గ్రామాన నుంచి వచ్చి సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు..ఈ కార్యక్రమంలోసిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, కమటం వెంకటేశ్వరరావు, సిపిఐ మండల కార్యదర్శి అనంతనేని సురేష్,ఏఐటీయూసీ మండలం అధ్యక్షులు రాయపూడి రాజేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఈనపల్లి పవన్ సాయి,సిపిఐ మండల సహాయ కార్యదర్శులు మేలపురం సురేందర్ రెడ్డి, ముత్తబోయిన వెంకటేశ్వర్లు,పగిడిపల్లి జంపయ్య,దంతాల జగదీష్, కమటం వీరన్న,ఎడెల్లి కమలాకర్, బండ్ల తిరుపతయ్య, కంచర్ల రవి, కల్లూరు నరసింహారావు, ఇరుగు శ్రీకాంత్, చిలుకాని శ్రీనివాస్, మర్రి నాగరాజు, దండి నాగేష్, మిత్తుల జి ఆర్, సబ్కా అజయ్, బడేటి ప్రవీణ్, ముత్తబోయిన వినోద్, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపులినాగారం గ్రామంలో రోడ్డు ప్రమాదం





**(మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 12:)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు కుండే కుమార్ మాట్లాడుతూ.. ఉదయం 4:30 కి గ్రామంలో.. ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది డబిల్ గూడా గ్రామానికి చెందిన ఇద్దరూ వ్యక్తులు కారులో వస్తుండగా ప్రమాదం జరిగిందని అన్నారు.. గ్రామంలో స్పీడ్ బ్రేకర్స్ లేకపోవడం వలన కారు అతివేగంగా రావడంతో గ్రామంలో ఉన్న స్తంభాన్ని ఢీకొనడంతో స్తంభం కింది భాగం పూర్తిగా విరిగిపోవడం జరిగింది కారు మూడు రౌండ్లు తిరిగినట్టుగా తెలిపారు.. ఇంకా ఎన్ని ఘోరాలు చూడాలి ఎన్నిసార్లు ప్రమాదాలు జరిగినప్పటికీ పట్టించుకునే అధికారులే లేరని తెలిపారు ఇప్పటికైనా గ్రామంలో అధికారులు వెంటనే స్పందించి గ్రామంలో స్పీడ్ బ్రేకర్లు వేయించవలసిందిగా కోరారు లేదంటే ఒక వారం వరకు చూసి అధికారులు చేయని యెడల బిజెపి పార్టీ తరపున గ్రామంలో స్పీడ్ బ్రేకర్లు వేయించి ప్రమాదాలను అరికడతామని బిజెపి పార్టీ సీనియర్ నాయకులు కుండే కుమార్ తెలియజేశారు

### ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు





**(గోదావరిఖని పట్టణం).( మన సాక్షి గొంతుక )**అన్నదానం, పండ్లు మిఠాయిల పంపిణిలి స్వామి వివేకానంద నూట అరవై మూడు జయంతి వేడుకలను పురస్కరించుకొని జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా డా.కండెరావు. సుధారాణి, కరీంనగర్, బయ్యాపు ప్రభంజన్ రెడ్డి వారి సౌజన్యం తో స్థానిక ఇందిరమ్మ కాలనీ లోని ప్రేమ చారిటబుల్ ట్రస్ట్ ఆవరణంలో జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా స్వామి వివేకానంద చిత్ర పటానికి ట్రస్ట్ నిర్వాహకులు దాసరి. స్వప్న మహేష్ పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఆ తరువాత కార్యక్రమన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు.స్వామి వివేకానంద ప్రసిద్ధి గాంచిన హిందూ యోగి అని, నరేంద్ర నాథ్ దత్తా రామకృష్ణ పరమహంస ప్రియ శిష్యుడని తెలిపారు. భారతదేశ చరిత్రలలోనే ఒక ప్రముఖ వ్యక్తి. రామకృష్ణ మఠం వ్యవస్థాపకుడని వివరించారు. ఆనాడే చికాగో లో జరిగిన సర్వ మత కార్యక్రమం లో ఆయనకు కొద్ది నిముషాలు ఇచ్చినా సమయంలో మన దేశ సంస్కృతి, సాంప్రదాయాల విశిష్టతను సనాతన ధర్మ గొప్పదనాన్ని చాటి చెప్పిన మహనీయులు వివేకానంద అని వర్ణించారు. అనంతరం అరవై నాలుగు మందికి అన్నదానం చేసి, పండ్లు, మిఠాయిలు పంపిణి చేసారు. ఈ కార్యక్రమం లో ట్రస్ట్ నిర్వాహకులు దాసరి.స్వప్న మహేష్ తో పాటు అమ్మలు, అక్క చెల్లండ్లు తదితరులు పాల్గొన్నారు.

# సొంత ఊర్లకు వెళ్లే వారు అప్రమత్తం గా ఉండాలి... ఎస్సై భూమేష్




**మన సాక్షి గొంతుక న్యూస్ రామక్రిష్ణపూర్**నిత్యం అప్రమత్తంగా ఉండండి,మీరు తీసుకునే జాగ్రత్తే, మీ ఇంటినీ రక్షిస్తుంది,మీ నివాస ప్రాంతాలలో ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు కనిపించినట్లయితే వెంటనే స్థానిక పోలీసులకి,లేదా డయల్ 100 కి సమాచారం అందించాలని ఎస్సై భూమేష్ తెలిపారు ఈ సందర్భంగా రామకృష్ణాపూర్ ఎస్సై.. భూమేష్ పట్టణ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ రాబోయే సంక్రాతి పండుగ సందర్భంగా సెలవులను పురస్కరించుకొని సొంత ప్రాంతాలకు, బంధువుల ఇండ్లకి, విహార యాత్రలకు వెళ్లే ప్రజలు,మరియు ఆపార్టుమెంట్ వాసులు,దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఓ ప్రకటనలో తెలిపారు.దొంగతనాల నియంత్రణకు కోసం పోలీస్ డిపార్ట్మెంట్ తరుపున అన్ని చర్యలు చేపట్టామన్నారు. సిబ్బంది నిత్యం గస్తీ తిరుగుతున్నారని, అదేవిధంగా ఈ సమయంలో పట్టణ ప్రజలు సైతం పోలీస్ శాఖ వారి సూచనలు పాటిస్తూ, దొంగతనాలు అరికట్టెందుకు గాను సహకరించలనీ చెప్తూ,ఈ క్రింది సూచనలు పాటించాలని అన్నారుమీ విలువైన వస్తువులను జాగ్రత్తగా భద్రపరచండి, పండుగను సురక్షితంగా జరుపుకోండి. మీ ఇళ్లు సురక్షితంగా ఉన్నప్పుడే పండుగ సురక్షితం అనీ మరవద్దు.ఊరికి వెళ్లాల్సి వస్తే మీ విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోండి. లేదంటే మీ ఇంట్లోనే రహస్య ప్రదేశంలో దాచుకోండి. బీరువా తాళాలను ఇంట్లో పెట్టవద్దు, అలాగే ఇతరులకు అందుబాటులో ఉంచరాదు తమతో పాటే తీసుకెళ్లాలి.సెలవుల్లో బయటికి వెళుతున్నప్పుడు మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ ఉండే తాళం, సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సర్ను ఏర్పాటు చేసుకోవడం చాలా ఉత్తమం తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరిగా పోలీస్టేషన్ లో సమాచారం ఇవ్వండి. మేము, మీ యొక్క వివరాలు నమోదు చేసుకొని మీ ఇళ్లపై నిత్యం నిఘా ఏర్పాటు చేస్తాం.మీ వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కు చేసుకోండి. ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా వీల్స్ లాక్ తో, చైన్స్ తో పోల్స్ లేదా చెట్లకు లాక్ వెయ్యడం మంచిదినమ్మకమైన వ్యక్తులను, వారి మొబైల్ నంబర్స్, ఆధార్ కార్డు డీటెయిల్స్ వారి గురించి పూర్తి వివరాలు తెలుసుకొని మాత్రమే వాచ్ మెన్/ సెక్యూరిటీ గార్డ్/ సర్వెంట్ గా పనిలో నియమించుకోవాలి. మీ ఇంట్లో స్వీయ రక్షణ కోసం సీసీ కెమెరాలను అమర్చుకోవాలి. 1000 రూపాయలకు ఆన్లైన్లో సీసీ కెమెరాలు లభిస్తున్నాయి అవి ఏర్పాటు చేసుకోవడం వలన లక్షల రూపాయల విలువైన ఆస్తులకు రక్షణ ఉంటుంది. ఆన్ లైన్లో ఎప్పటికప్పుడు మొబైల్ లో మీ ఇంటిని, పరిసరాలను లైవ్/ ప్రత్యేక్షంగా చూసుకొవచ్చు. సెక్యూరిటీ సర్వేలైన్స్ కు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయి.మీరు ఊరు వెళ్తున్నప్పుడు మీ పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలి. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టన్ వేయాలి. ఇంటిముందు,మరియు ఇంట్లో ఏదో ఒక గదిలో లైట్ వేసి ఉంచాలిమీరు ఇంట్లో లేనప్పుడు పని మనుషులు ఉంటే రోజు వాకిలి ఊడ్చమని చెప్పాలి. ఇంటి ముందు చెత్త చెదారం, న్యూస్ పేపర్స్, పాలప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడండి. వాటిని కూడా గమనించి నేరస్థులు దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉన్నదనే విషయం గమనించగలరు.మీ కాలనీల్లో ఎవరైనా, కొత్తవ్యక్తులు లేదా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసు స్టేషన్ కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వండి. లేదా డయల్ 100 కు కాల్ చేయండి.పట్టణ ప్రజలందరు తప్పనిసరిగా పోలీస్ శాఖ వారి సూచనలు పాటిస్తూ, దొంగతనాలను నియంత్రించడంలో సహకరించగలరనీ ఎస్సై..తెలిపారు.

### భూమి కోల్పోయిన రైతులకు

# నష్టపరిహారం కల్పించాలి



**( మన సాక్షిగొంతక ప్రతినిధి మహేశ్వరం జనవరి 12:)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని ఆకుల మైలారం గ్రామంలో.. గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్డు లో భూమి కోల్పోయిన రైతులకు నష్ట పరిహారం గురించి రెవెన్యూ అధికారులు తో చర్చించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఏర్పుల నరేష్, ఉపసర్పంచ్ అర్చన సురేష్, వార్డు సభ్యులు గ్రామ పెద్దలు యువకులు రైతులు పెద్ద ఎత్తున ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది



### నర్సాయపల్లి లో స్వామి వివేకానంద

# జయంతి వేడుకలు.

**మన సాక్షి గొంతుక/మద్దూర్ మండలం** సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం లోని నర్సాయపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ శనిగరం సత్యనారాయణ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీపీ బద్దీపడగ కృష్ణా రెడ్డి,హాజరయ్యారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికిపూలమాలలువేసిక్రీడలుప్రారంభించారు.వాలీబాల్,క్రికెట్,కబడ్డీ ,పోటీలు ప్రారంభించి క్రీడా సామాగ్రిని పోతుగంటి కిషన్ క్రీడాకారులకు అందజేశారు. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ నా స్వంతంగా మొదటి ద్వితీయ విజేతలకు మొదటి బహుమతిగా 10,వేల రూపాయలు,ద్వితీయ బహుమతి 5 వేల రూపాయలు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఉత్తమ క్రీడాకారులకు 2,116రూపాయలను అందజేస్తాన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మంతెన భరత్ రెడ్డి,వార్డు సభ్యులు రాగల బాల నర్సాయ్య,చల్ల సతీష్ రెడ్డి,బొప్ప కిషన్,గీత,పోతుగంటి విజయ,గట్టు సంతు,,చల్లా ఊపేందర్ రెడ్డి,ముస్త్యాల ప్రవీణ్ గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.



# ఉద్యమకారుల సంక్షేమమే లక్ష్యంగా ముందుకెళ్తాం పాండురంగారెడ్డి



**( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 12:)**రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని పాండురంగారెడ్డి మాట్లాడుతూ... ?తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారుల సంక్షేమం మరియు రాష్ట్ర భవిష్యత్ దిశానిర్దేశంపై తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ కమిటీ ప్రత్యేక కార్యాచరణను నివేదిక రూపకల్పన చేపట్టిందిని. ఈ సందర్భంగా కమిటీ ప్రతినిధులు కప్పాటి పాండురంగారెడ్డి తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, నంగావత్ రాజేష్ నాయక్ తెలంగాణ జాగృతి ములుగు జిల్లా అధ్యక్షుడు, బండారు శ్రీనివాస్ గౌడ్ తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శి, శీలం విజయేందర్ కమిటి సభ్యులు విలేఖరులకు ప్రకటనలో వెల్లడించారు.సోమవారం తెలంగాణ వివిద ఉద్యమ సంఘాల కమిటీ సభ్యులతో మరయి ఉద్యమ కారులతో కలసి వారి స్థితి గతులు.
పై సమగ్ర నివేదికను తయారు చేస్తున్నామని వారు అన్నారు..
తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఉద్యమకారులుకు వారి ఆకాంక్షలు ఎంతవరకు నెరవేరాయి అనే అంశంపై సమీక్ష స్వరాష్ట్ర సాధన కోసం అలుపెరగని పోరాటం చేసిన ఉద్యమకారుల ప్రస్తుత జీవన స్థితిగతులు, వారికి అందాల్సిన ఫలాలపై దృష్టి సారించడం. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర అధ్యయనం చేసి, ఉద్యమకారుల భవిష్యత్తుకు భరోసా కల్పించేలా ఒక పక్కా 'బ్లూ ప్రింట్ష (బ్లూ ప్రింట్) ను రూపొందించడం జరుగుతుందని
తెలంగాణ ఆత్మగౌరవ ప్రస్థానాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు, ఉద్యమకారులందరికీ తగిన గుర్తింపు మరియు సంక్షేమం దక్కేలా చూడటమే తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితక్క ప్రధాన లక్ష్యం అని త్వరలోనే ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను కవితక్క గారు ఏర్పాటు చేసిన స్టీరింగ్ కమిటీకి అందజేస్తామని అన్నారు.ఈ కార్యక్రమం లో ఉండెల్లి బాబూరావు, రమేశ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మన సాక్షి
గొంతుక
మంగళవారం13 జనవరి2026

# మహిళా సంఘాల భవనానికి సొంత స్థలం బహుకరించిన



**మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:**నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండల కేంద్రంలో మహిళా సంఘాల భవన నిర్మాణానికి స్థల సమస్య ఏర్పడిన నేపథ్యంలో గుర్రంపోడు ఉపసర్పంచ్ మేకల కోటిరెడ్డి తన ఉదారతను చాటుకున్నారు. మండల కేంద్రంలో మహిళా సమాఖ్య భవనానికి సరైన స్థలం లేకపోవడంతో, కోటిరెడ్డి తన సొంత భూమిని విరాళంగా ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. ఈ స్థలాన్ని సోమవారం ఏపిఎం యేసయ్య స్థానిక సర్పంచ్ జాల యాదయ్య, పంచాయతీ సెక్రటరీ నాగరాజు తో కలిసి పరిశీలించారు,మహిళా సంఘాల అభివృద్ధికి, వారి సమావేశాలు మరియు కార్యకలాపాలకు శాశ్వత భవనం ఉండాలనే లక్ష్యంతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. సామాజిక ప్రయోజనం కోసం తన విలువైన భూమిని కేటాయించినందుకు గాను మండల మహిళా సమాఖ్య ప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు ఆయనను అభినందిస్తున్నారు.ఈ భవన నిర్మాణం పూర్తయితే మండలంలోని అనేక స్వయం సహాయక సంఘాలకు ఎంతగానో ఉపయోగపడనుంది ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మురళిచారి అమీర్ ఇద్దయ్య మౌలానా ఖాదర్ శివ సైదుమియ్య లింగయ్య కొండలు కారోబార్ ముదుసు పవన్ తదితరులు పాల్గొన్నారు



## విద్యార్థులకు ఉన్నతమైన లక్ష్యాలు ఉండాలి కేఎల్ఆర్



**(మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 12:)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో కెఎల్ఆర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలతో ముందుకు వెళ్లినప్పుడే ఏదైనా సాధ్యమని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.ఇవాళ వివేకనందుడి జయంతి సందర్భంగా మహేశ్వరం మండలం పెండ్యాల గ్రామంలో 25వ సిల్వర్ జూబ్లీ స్వామి వివేకనంద కబడ్డీ ఛాలెంజ్ కప్ ను అట్టహాసంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లక్ష్మారెడ్డి... విద్యార్థులకు క్రీడా స్ఫూర్తితోపాటు ఆధునిక టెక్నాలజీపై అవగాహన ఉండాలని కోరారు. ప్రపంచానికి ఆదర్శప్రాయుడైన స్వామి వివేకనంద చరిత్రను నేటి తరం తెలుసుకోవాలన్నారు. ఏఐ ద్వారా వాట్సాప్ ఫీచర్ లో టెక్స్ట్, వాయిస్ మెసేజ్ ఇచ్చిన వెంటనే పూర్తి సమాచారం ఇస్తుందని కిచ్చెన్న సూచించారు.స్కూల్, విద్యార్థులకు అవసరమైన వాటిని ప్రభుత్వం లేదా తన కేఎల్ఆర్ ట్రస్ట్ ద్వారా అందిస్తామని హామీ ఇచ్చారు.పేదలు సైతం గొప్పవారిగా మారాలంటే చదువుతోనే సాధ్యమన్నారు. అంతకుముందు మన్సాన్ పల్లి చౌరస్తాలో వివేకనందుడి విగ్రహానికి పూల మాలలు వేసి జయంతిలో పాల్గొన్నారు కాంగ్రెస్ నేతలు, ప్రజాప్రతినిధులు.

## నూతన సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లను సత్కరించిన సబితా ఇంద్రారెడ్డి.





**( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 12:)**రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పరిధిలోని పెద్దపులినాగారం గ్రామ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బండారి లింగం ముదిరాజ్ గెలుపొందిన సందర్భంగా ఉప సర్పంచ్ మంచే చంద్రకళ పాండు యాదవ్ మరియు వార్డు సభ్యులను అభినందించి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ :- బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి లింగంని అలాగే వార్డు సభ్యులను గెలిపించినందుకు పెద్దపులినాగారం గ్రామ ప్రజలకు అభినందనలు తెలిపారు, పెద్దపులి నాగారం గ్రామ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానన్నారు, అలాగే రాబోయే ఎంపీటీసీ జడ్పిటిసిల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు..గ్రామ పంచాయతీల అభివృద్ధికై జడ్పీ నిధులు అవసరమని జెడ్పిటిసిలను గెలిపించుకోవడం ద్వారా జిల్లా పరిషత్ నుండి అధిక నిధులు తెచ్చుకొని గ్రామాలను అభివృద్ధి పథంలో నడపవచ్చు అన్నారు.. అలాగే ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల మంజూరు కై కమిషన్లు ఇవ్వాలని వేధిస్తున్న అధికారులపై మండిపడ్డారు, ఈ విషయమై కలెక్టర్ తో మాట్లాడతానన్నారు.ఈ కార్యక్రమంలో..బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు




## ఇందిర మహిళా శక్తి చీరలను పంపిణీ

**మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిర మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం రోజున చామ్లేడ్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గుండెబోయిన శారద కిరణ్ కుమార్ మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మహిళాకు ప్రాధాన్యమిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుండబోయిన శారద కిరణ్ కుమార్ మరియు ఉప సర్పంచ్ గుండెబోయిన చిన్న పెద్దలు, వార్డ్ మెంబర్లు మోపురి శివ, పగిడిమర్రి మహేష్, సిలువేరు లింగమ్మ, కాంగ్రెస్ కార్యకర్తలు గాదెపాక ఏడుకొండలు బచ్చనబోయిన అజయ్ గుండెబోయిన వెంకన్న పొగాకు నారాయణ కొంక ఈశ్వరయ్య ఆవుల యేసు జక్కలి లక్ష్మయ్య, గ్రామ ప్రజలు మహిళలు యువకులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానందుని స్ఫూర్తి కొనసాగించండి చేపంగి ప్రవీణ్



**( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 12:)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో కోళ్ల పడకల్ గ్రామంలో గ్రామ సర్పంచ్ చేపంగి ప్రవీణ్ మాట్లాడుతూ..స్వామి వివేకానందుని ఆదర్శాలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో భాగం చేసుకోవాలని,ఆయన చూపిన బాటలో నడవడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని కోళ్ల పడకల్ గ్రామ సర్పంచ్ చేపంగి ప్రవీణ్ అన్నారు. సోమవారం 'జాతీయ యువజన దినోత్సవం' (నేషనల్ యూత్ డే) సందర్భంగా గ్రామంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ ప్రవీణ్ గారు స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి భక్తిశ్రద్ధలతో నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని నమ్మిన గొప్ప మహనీయుడు వివేకానందుడని కొనియాడారు.యువతలో ఆత్మవిశ్వాసాన్ని,దేశభక్తిని నింపడంలో ఆయన ప్రసంగాలు ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.నేటి తరం యువత వ్యసనాలకు దూరంగా ఉండి,వివేకానందుని ఆశయాలను పాటిస్తూ సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు,యువజన సంఘాల సభ్యుల నాయకులు,నూతన పాలకవర్గం సభ్యులు,గ్రామ పెద్దలు, పాల్గొని స్వామి వివేకానంద సేవలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొనకోళ్లపడకల్ సర్పంచ్ చేపంగి.ప్రవీణ్ ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు



### గుర్రంపోడును ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

## సర్పంచ్ జాల యాదయ్య

**మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:**నల్గొండ జిల్లా గుర్రంపోడు మండల కేంద్రంలోని బంగ్లా ఆవరణలో సర్పంచ్ జాల యాదయ్య అధ్యక్షతన సోమవారం గ్రామసభ నిర్వహించబడింది.ఈ సమావేశానికి గ్రామ ప్రజలు, వార్డు సభ్యులు మరియు ప్రభుత్వ అధికారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.సి.సి. రోడ్ల నిర్మాణం, మురుగునీటి కాలువల మెరుగుదల వంటి పనులను సర్పంచ్ వివరించారు. రాబోయే కాలంలో మిగిలిపోయిన అంతర్గత రహదారులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపరచాలని, మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికీ క్రమ తప్పకుండా తాగునీరు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు.మురుగు కాల్వలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సిబ్బందికి సూచించారు.అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని జాల యాదయ్య పేర్కొన్నారు. పెన్షన్లు, రేషన్ కార్డులు మరియు ఇతర లబ్ధిదారుల జాబితాను పారదర్శకంగా రూపొందించాలని తీర్మానించారు.గ్రామస్తులు తమ దృష్టికి తెచ్చిన వీధి దీపాల సమస్య, స్మశాన వాటిక అభివృద్ధి మరియు పాఠశాల మౌలిక సదుపాయాల గురించి చర్చించారు ఈ సందర్భంగా సర్పంచ్ జాల యాదయ్య మాట్లాడుతూ.. "గ్రామ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం చాలా ముఖ్యం. రాజకీయాలకు అతీతంగా గుర్రంపోడును ఒక ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. బంగ్లా కేంద్రంగా జరుగుతున్న ఈ గ్రామసభ ప్రజల గొంతుకగా నిలుస్తుంది" అని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగరాజు,ఉప సర్పంచ్ మేకల కోటిరెడ్డి, వార్డు సభ్యులు మురళి చారి, అమీర్, ఇద్దయ్య, మౌలాన, ఖాదర్, శివ, సైదుమియ్య, లింగయ్య, కొండలు, గ్రామ పెద్దలు జాల పెద్ద సత్తయ్య, తగుల్ల యాదయ్య, వెంకటయ్య,మరియు యువకులు పాల్గొన్నారు. గ్రామ సమస్యల పరిష్కారానికి సర్పంచ్ తీసుకుంటున్న చొరవపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు



### టిపిసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుని కలిసిన మహేశ్వరం

## నియోజకవర్గ నాయకులు

**(మనసాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 12 :)**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం నాయకులు టిపిసిసి ఎస్సి సెల్ రాష్ట్ర అధ్యక్షులు మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవంపల్లి సత్యనారాయణ ని మర్యాదపూర్వకంగా కలిసిన మహేశ్వరం నియోజకవర్గం నాయకులుబేగంపేట్ లోని హెూటల్ హరిత రీసెట్ లో నూతనంగా టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ గా నియమితులైన మానకొండూరు శాసన సభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరణ కార్యక్రమం కోసం రాష్ట్రంలోని జిల్లాల ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్,మరియు నియోజకవర్గం ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ల తో కలిసి సలహాలు,సూచనలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ క్యారగారి శ్రీధర్ మరియు వైస్ చైర్మన్ వత్తుల నారాయణ , ప్రధాన కార్యదర్శి కప్పటి ఆంజనేయులు,తుక్కుగూడ మున్సిపాలిటీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ కప్పల రాజు,బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ బొల్లపల్లి కుమార్,మహిళా అధ్యక్షురాలు అమృత , మహేశ్వరం మండలం ఆర్గనైజర్ సెక్రెటరీ బొల్లపాక జంగయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.



## నర్సాయపల్లి సర్పంచ్ సన్మానించిన దూల్మిట్ట మండల బి ఆర్ ఎస్వీ మండల అధ్యక్షుడు

**మన సాక్షి గొంతుక/మద్దూరు మండలం** సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం నర్సాయపల్లి గ్రామంలో బద్దిపడగ కృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైనా గ్రామ సర్పంచ్ శనిగరం సత్యనారాయణ గారిని సన్మానించడం జరిగింది,ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భరత్ ,వార్డ్ సభ్యులను చల్లా సంతోష్ రెడ్డి,రాగుల బాల్ నర్స్ ,చల్లా ఉపేందర్ రెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొనడం జరిగింది.



# రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం

**మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్**మధిర మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో మధిర టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ రమేష్ ఆదేశాల మేరకు రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమాన్ని టౌన్ ఎస్ఐ కిషోర్ వారి సిబ్బందితో కలిసి నిర్వహించారు.దీనిలోని భాగంగా మధిర ఆర్ వి కాంప్లెక్స్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఎస్సై కిషోర్ మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ పాటించడం వల్ల రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని ప్రతి ఒక్కరు విధిగా ట్రాఫిక్ రూల్స్ ను పాటించాలని,మైనర్లకు వాహనాలు ఇవ్వడంతో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నట్లు మైనర్లకు వాహనాలు ఎవరు ఇవ్వవద్దని తల్లిదండ్రులను కోరారు.ఈ సంక్రాంతి సెలవుల కారణంగా మైనర్ లు ఇష్టానుసారం ట్రాఫిక్ రూల్స్ ను పాటించకుండా రోడ్డుపైకి వస్తే చట్టపరమైన చర్యలతో పాటు ఫైన్ విధించడం జరుగుతుందని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ప్రకాష్,బ్లూ కోర్ట్ సిబ్బంది ప్రసాద్,శేఖర్ పాల్గొన్నారు.



# పైరవీలకు తావులేదు

**మెదక్ జిల్లా ప్రతినిధి మనసాక్షి జనవరి12** ప్రజావాణి కార్యక్రమంలో పిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, జిల్లాలోని పలు గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలు, వివాదాలు, పోలీసు సంబంధిత ఇబ్బందులను జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాస రావు, నేరుగా వివరించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ ప్రతి ఫిర్యాదుదారునితో వ్యక్తిగతంగా మాట్లాడి, వారి సమస్యలను పూర్తిగా తెలుసుకుని, వాటిని క్షుణ్ణంగా పరిశీలించారు. ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ, సంబంధిత సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, సబ్‌ఇన్‌స్పెక్టర్లకు తగిన ఆదేశాలు జారీ చేశారు. కొన్ని కేసుల విషయంలో సంబంధిత ఎస్‌హెచ్‌ఓలతో ఫోన్‌లో మాట్లాడి, త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని, ఎలాంటి పైరవీలు అవసరం లేకుండా నేరుగా పోలీస్ అధికారులను సంప్రదించాలని సూచించారు. చట్టపరమైన మార్గంలో ప్రతి ఒక్కరికీ న్యాయం అందించడం పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని తెలిపారు. పోలీస్ వ్యవస్థ పూర్తిగా ప్రజల కోసమేనని, ఎవరి జోక్యం లేకుండా నిర్భయంగా తమ సమస్యలను వెల్లడించాలని పిలుపునిచ్చారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ఇప్పటికే అనేక సమస్యలు పరిష్కారమై ప్రజల్లో పోలీస్ శాఖపై నమ్మకం మరింత పెరిగిందని ఎస్పీ పేర్కొన్నారు.

# రాయికల్ మండల వ్యాప్తంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**మన సాక్షి గొంతుక న్యూస్ రాయికల్ ప్రతినిధి// రమాపతి రావు** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ, మండల గ్రామాలలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు రామాజీపేట గ్రామంలో యువ మిత్ర యూత్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా వివేకానంద విగ్రహానికి పూలమాలలతో యువ మిత్ర యూత్ అధ్యక్షులు నేతుల తిరుపతి గ్రామ సర్పంచ్ బెజ్జెంకి మోహన్, మాజీ ఎంపీటీసీ ఆకుల మహేష్ గ్రామ యువకులు యూత్ సభ్యులు ఘనంగా కార్యక్రమం నిర్వహించారు యూత్ అధ్యక్షులు నేతుల తిరుపతి మాట్లాడుతూ వివేకానందుని ఆశయాలను, ఆయన గొప్పదనాన్ని కొనియాడారు ఇట్టి కార్యక్రమంలో యూత్ సభ్యులు, గ్రామ యువత,యువ నాయకులు పాల్గొన్నారు.మహితాపూర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సోమవారం వివేకానందుడి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్వామి వివేకానంద విగ్రహానికి గ్రామ బిజెపి అధ్యక్షుడు సద్ది మహిపాల్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు.యువత స్వామివివేకానంద అడుగుజాడల్లో నడవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాజనాల మధు కుమార్,తొగిటి లక్ష్మీనారాయణ,కొల్ల కృష్ణారెడ్డి, పాలడుగు రామన్న,దేశవేణి శ్రీనివాస్, పరమేష్,రాజేందర్,లింగారెడ్డి,మనోజ్ పాల్గొన్నారు.భూపతిపూర్ లో వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా పుష్పాంజలి కార్యక్రమం నిర్వహించి జండా వందనం చేసారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు తుమ్మనపెల్లి విజయ్, ఉపసర్పంచ్ సంజీవచారి, గ్రామ నాయకులు గుర్రం మహేందర్ గౌడ్, జక్కుల చంద్రశేఖర్, కొమురయ్య, మరియు యూత్ సభ్యులు ప్రసాద్, గంగాధర్, సురేష్, సుధాకర్, జలంధర్, వెంకటాద్రి, రాజు, సాగర్, హరీష్, మహేష్, రమేష్, మధు, శేఖర్ లు పాల్గొన్నారురాయికల్ భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక వివేకానంద విగ్రహం వద్ద పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో రాయికల్ బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు కుర్మ మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శులు కూనారపు భూమేష్, బన్న సంజీవ్, ఉపాధ్యక్షులు అల్లె నర్సయ్య జిల్లా కార్యదర్శి శ్రీమతి సురతాని భాగ్యలక్ష్మి, సీనియర్ నాయకులు మచ్చ నారాయణ సామల సతీష్, సింగని సతీష్, తోకల శంకర్, బోగ రాము, ఆడెపు రాజీవ్, పుర్రె శ్రీధర్, సింగు నరేష్, వాసం నర్సయ్య, తోపారపు ఆశాలు, దాసరి సంతోష్ మచ్చ శంకర్, గడ్డం పెద్దమల్లయ్య, దూలూరి రెడ్డి, శ్రీగద్దె సుమన్, గడ్డం చిన్నమల్లయ్య, బైరి సంతోష్ దేవనపల్లి గణేష్, అశోక్, సోషల్ మీడియా కన్వీనర్ కట్కం కిషోర్. పాల్గొనడం జరిగింది.

## శ్రీనిధి జూనియర్ కళాశాల సంక్రాంతి పండుగ

# సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహణ



**మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్**మధిర పట్టణ కేంద్రంలో గల శ్రీనిధి జూనియర్ కళాశాల నందు సంక్రాంతి సంబరాలు భాగముగా శ్రీనిధి విద్యా సంస్థల చైర్మన్ అనిల్ కుమార్ నెహ్రూ ఆదేశాల మేరకు కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ బాబు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శ్రీనిధి విద్యాసంస్థల అధినేత అనిల్ కుమార్ నెహ్రు మాట్లాడుతూ మన సాంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించెలా నేటి యువతకు మన తెలుగు సంప్రదాయాలు మరియు రైతన్నల ప్రాముఖ్యతను తెలియజేస్తూ ప్రతి సంవత్సరము మన కళాశాలలో ఈ విధముగా నిర్వహించటం ఎంతో సంతోషం సాంప్రదాయ పద్ధతిలో ముగ్గుల పోటీ, సాంస్కృతిక కార్యక్రమాలు ఆట పాటలులో పాల్గొన్న విద్యార్థులకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేసినారు.అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## నర్సాయపల్లి సర్పంచ్ అభ్యర్థి సన్మానించిన దూల్మిట్ట

# మండల బి ఆర్ ఎస్వీ మండల అధ్యక్షుడు

**మన సాక్షి గొంతుక/మద్దూరు మండలం** సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం నర్సాయపల్లి గ్రామంలో బద్దిపడగ కృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైనా గ్రామ సర్పంచ్ శనిగరం సత్యనారాయణ గారిని బి ఆర్ ఎస్వి దూల్మిట్ట మండల అధ్యక్షులు రచ్చ శ్రీకాంత్ గారు సన్మానించడం జరిగింది,ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భరత్ ,వార్డ్ సభ్యులను చల్లా సంతోష్ రెడ్డి,రాగుల బాల్ నర్స్ ,చల్లా ఉపేందర్ రెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద

# జయంతి వేడుకలు



**మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్**మధిర విద్యుత్ శాఖ సబ్ డివిజన్ ఏడిఈ ఎం అనురాధ ఆధ్వర్యంలోశ్రీ స్వామి వివేకానంద 164వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.భారతదేశ యువత స్ఫూర్తి ప్రదాత అయిన స్వామి వివేకానందుని చిత్రపటానికి పూలమాల వేసి ఘనమైన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మధిర పట్టణ,రూరల్,ఎర్రుపాలెం, మామునూరు ఏఈలు ఎస్ అనిల్ కుమార్,ఎస్ మైథిలి, జి అనుష,వి గణేష్ లతోపాటు సిటీ మీటర్ ఏఈ వంశీ,మధిర ఈఆర్వో కార్యాలయం ఏఏఓ జి. వినయ్ మరియు సబ్ ఇంజనీర్ సాయి,శ్రీధర్,భాను, కుమారి తదితరులు పాల్గొని వివేకానందునికి ఘనమైన నివాళి అర్పించారు.

# అర్బన్ పార్క్ లో వున్ హాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోతుల ఆహార సేకరణ కేంద్రం ఏర్పాటు



**మెదక్ జిల్లా ప్రతినిధి మనసాక్షి జనవరి 12** నర్సాపూర్ అర్బన్ పార్కులో వున్ హాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కోతుల ఆహార సేకరణ కేంద్రం ఏర్పాటు చేసిన స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీధర్ యాదవ్ మాట్లాడుతూ కోతులకు అడవుల్లో ఆహారం దొరకపోవడం వలన గ్రామాల్లో ఎక్కువగా సంచరిస్తున్నాయి ప్రజలు కోతుల వలన భయభ్రాంతులకు గురవుతున్నారు బడికి వెళ్లే పిల్లలు కోతులకు భయపడి బడికి వెళ్లకుండా మారం చేస్తున్నారు ద్విచక్ర వాహనంపై వెళ్లేవారిని వెంబడించడం వలన ప్రమాదాలకు గురవుతున్నారు కోతుల బెడదపై ప్రభుత్వం కూడా ప్రత్యేక దృష్టిని పెట్టాలన్నారు ఫౌండేషన్ వారు తీసుకున్న నిర్ణయానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ వారికి ఎల్లవేళలా మా సహాయ సహకారాలు ఉంటాయన్నారు ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చిన్న రమేష్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘ సాని సురేష్ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు గౌడ్ నర్సాపూర్ మండల అధ్యక్షులు నాగేష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బానోత్ జ్యోతి కొండా ల విజయాన్ని కాంక్షిస్తూ కరుణగిరిలో మొక్కులు తీర్చుకున్న ఎస్సీ కాలనీవాసులు





**మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్**బోనకల్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో తమ మద్దతుతో సర్పంచ్ అభ్యర్థి బానోతు జ్యోతి కొండ లు ఘన విజయం సాధించడంతో ఆనందోత్సాహాల్లో మునిగిన ఎస్సీ కాలనీవాసులు ఖమ్మం కర్ణగిరి చర్చిలో ప్రత్యేక మొక్కు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్నికల్లో విజయం సాధించిన నేపథ్యంలో దేవునికి కృతజ్ఞతలు తెలియజేస్తూ భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనా కార్యక్రమాలు నిర్వహించి,గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమం,శాంతి సౌభ్రాతృత్వాలు కొనసాగాలని ఆకాంక్షించారు.నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధి ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేసి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించాలని ప్రార్థించారు.ఎస్సీ కాలనీవాసులు కుటుంబ సభ్యులతో కలిసి పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ మొక్కు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.గ్రామంలో ఐక్యత,సామరస్యం నెలకొని ఉన్నదానికి ఈ కార్యక్రమం నిదర్శనంగా నిలిచిందని పలువురు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బోనకల్ గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి ఉపసర్పంచ్ కొండ లు పాల్గొని ప్రత్యేక ప్రార్థన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం మరియు మా గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన ఎస్సీ కాలనీవాసులకు ధన్యవాదాలు తెలియజేశారు. బోనకల్ గ్రామ ప్రజల ఆశలను నిరాశ పరచకుండా గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం అనంతరం కాలనీవాసులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ, గ్రామంలో అభివృద్ధి పనులు వేగంగా చేపట్టాలని కొత్త ప్రజాప్రతినిధిని కోరారు. ఎన్నికల అనంతరం శాంతియుత వాతావరణంలో నిర్వహించిన ఈ మొక్కు కార్యక్రమం గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమంలో మూడవ వార్డు మెంబర్ అంతోటి శ్రీను,ఆరవ వార్డ్ మెంబర్ అంతోటి సునీత, పదకొండవ వార్డు మెంబర్ ఉప్పర శ్రీను మరియు బోనకల్ గ్రామ ఎస్సీ కాలనీవాసులు కుటుంబ సభ్యులతో కలిసి అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కార్తీక్ డెంటల్ క్లినిక్ ను సందర్శించిన ఎంపి చామల

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**పట్టణ కేంద్రంలో కార్తీక్ డెంటల్ క్లినిక్ డా.అంబటి కార్తీక్ రాజు హాస్పిటల్ ను నూతన భవనంలోకి డెంటల్ క్లినిక్ ను మార్చడంతో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి సోమవారం హాస్పిటన్ ను సందర్శించారు .ఈ సందర్భంగా వారికి పూల బొకే ఇచ్చి స్వాగతం పలికారు.అదేవిదంగా ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతు హైదరాబాద్ తరహాలో అత్యాధునిక పరికరాలతో మంచి సేవలు జనగామ ప్రజలకు అందించాలని డా" అంబటి కార్తీక్ రాజు ను కోరారు.ఈ కార్యక్రమంలో జనగామ డిసిసి అధ్యక్షులు లకావత్ దన్వంతి,టిపిసిసి మెంబెర్ డా లక్ష్మినారాయణ నాయక్,కాంగ్రెస్ నాయకులు నాగపురి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



మియాపూర్ మదినగూడ ఆవరణలో మహనీయుడు స్వామి వివేకానంద గారి జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.యువతకు ఆదర్శప్రాయుడు,స్ఫూర్తి ప్రదాత,భారతదేశ ఔనత్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహానుభావుడు స్వామి వివేకానందుడు అని కొనియాడారు.జిట్టా యువసేన నాయకులు సేవర్తి మధు,యువజన నాయకులు అడప సురేష్,పరుశరామ్, శ్రీధర్,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

**మన సాక్షి గొంతుక న్యూస్/మియాపూర్:**

# విలేకరి,రాంబాబు ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్న, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు: డాక్టర్. మట్టా దయానంద్ విజయకుమార్:



**సత్తుపల్లి జనవరి మన సాక్షి, న్యూస్ :** సత్తుపల్లి మండలం. వేంసూరు టూ,విజయవాడ రోడ్ లో, రాణి ఫంక్షన్ హాల్ డాక్టర్ : మట్టా దయానంద్ విజయ్ కుమార్, పుట్టినరోజు ఘనంగా జరిగింది.సందర్భంగా, ర్యాలీ లో, పాల్గొని, మోటార్ బైక్ మీద,వస్తూ ఉండగా, రోడ్డు క్రాస్ అయ్యే క్రమంలో, విజయవాడ వెళుతున్న కారు. స్పీడ్ గా రావడంతో బైక్ను ఢీ కొట్టింది.ఈ ప్రమాదంలో, గాయపడిన విలేఖ ప్రజా గొంతుకు విలేఖరి, రాంబాబు కు బలంగా ఢీకొనడంతో,వెన్నుపోసుకు బలమైన గాయాలు తగిలాయి, కాలు ప్యాక్చర్ అయింది. సమయంలో, స్పృహ తప్పి పడిపోయాడు, వెంటనే అక్కడ ఉన్నవారు,వచ్చి, లేపి రఘురాం హాస్పిటల్ లో, జాయిన్ చేశారు. వెన్నుపూసకి బలంగా తగలడంలో ఎక్సరే తీసినారు. బాగా నొప్పి రావడంతో, ఖమ్మం తీసుకెళ్లాలని తెలియజేశారు. ఖమ్మంలో వేద హాస్పిటల్లో ఎంఆర్ఐ సిటీ స్కానింగ్ తీసినారు. బ్యాక్ సైడ్ అంటే వెన్నుపూస బాగా కదిలి,బాగా ఉబ్బింది.స్పెల్లింగ్ వస్తుందని, డాక్టర్ తెలియజేశారు. టూ, మంత్ రెస్ట్ తీసుకోవాలని తెలిపారు.ఈ ప్రమాదం జరిగిందని తెలియజేసిన వెంటనే,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు,డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ సిద్ధారం గ్రామం వచ్చి, రాంబాబు ను,పరామర్శించి, ఆరోగ్య విషయాలు అడుగు తెలుసుకొని, కుటుంబ సభ్యులకు ధైర్యం ఇచ్చారు. హాస్పిటల్ లో తీసిన స్కానింగ్ ఎక్రే ఎంఆర్ఐ. రిపోర్టులను పరిశీలించారు.మరియు రెస్ట్ తీసుకోవాల్సిందిగా తెలియజేశారు. వారి వెంట కాంగ్రెస్ మండల కమిటీ నాయకులు సిద్ధారం కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో ఘనంగా స్వామి వివేకానంద

# జయంతి వేడుకలు

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:అఖిల** భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ జనగామ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 163 వజయంతి



వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కన్వీనర్ గుంటుపల్లి కార్తీక్ మాట్లాడుతూ స్వామి వివేకానందుని మాట ఎందరో యువకులకి మార్గదర్శం అన్నారు.భారతదేశం యొక్క సంస్కృతిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పాడు అని అన్నారు.అలాగే దేశాన్ని మార్చేది ఈ సమాజాన్ని నడిపేది యువతేనన్న మాటను వంద సంవత్సరాల క్రితమే ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు వివేకానంద అని అన్నారు.అలాంటి మహనీయుని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థి మరియు యువత అంతా అతని మార్గంలో నడవాలని అన్నారు.తదనంతరం రాష్ట్ర లా ఫోరం కో కన్వీనర్ తోట హృతిక్ సాయి మాట్లాడుతూ స్వామి వివేకానంద,ఆధ్యాత్మికతకు అలవాటు పడి శ్రీ రామకృష్ణ పరమహంస దగ్గర శిష్యులుగా చేరి సందేశం పుచ్చుకునే భారతదేశం యొక్క సంస్కృతి ప్రపంచ దేశాలకు చాటి చెప్పాడు అని అన్నారు.వివేకానంద భారత ఖ్యాతిని ఖండాలకు వ్యాపింపజేసిన మహోన్నత వ్యక్తి అని అన్నారు.ఇనుప కండరాల ఉక్కు నరాలు పవిత్రమైన మనసు ఉన్న యువత 100 మందిని ఇస్తే దేశ రాతను మారుస్తా అని అన్న ఆయనను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు.యువత చదువుతోపాటు సేవాభావం క్రమశిక్షణ దేశభక్తి అలవర్చుకొని సమాజ నిర్మాణం కోసం ముందు ఉండాలని ఆయన పిలుపునిచ్చారని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేశగాని సాయి, రాహుల్,రాకేష్ తదితరులు పాల్గొన్నారు

# బీసీ జేఏసీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:** జిల్లా కేంద్రంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా నందు స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జాతీయ యువజన దినోత్సవంను జనగామ జిల్లా బీసీ జేఏసీ ఆధ్వర్యంలో పండుగ హరీష్ ముదిరాజ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు మంగళంపల్లి రాజు మాట్లాడుతూ స్వామి వివేకానంద యువతకు ఆత్మవిశ్వాసం,దేశభక్తి, క్రమశిక్షణ,సేవాభావం వంటి విలువలను బోధించిన మహానుభావుడు అని కొనియాడారు.“లేచి నిలబడండి,లక్ష్యాన్ని చేరేవరకు ఆగకండి” అనే ఆయన సందేశం నేటి యువతకు మార్గదర్శకమని అన్నారు.యువత విద్య,కృషి, నైతిక విలువలతో సమాజ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా యువత తమ హక్కుల కోసం చైతన్యవంతులుగా ఉండి, సమానత్వం,సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని నాయకులు సూచించారు..ఈ కార్యక్రమంలోబీసీ జేఏసీ నాయకులు మంగంపల్లి రాజు,బీసీ జేఏసీ యువజన అధ్యక్షులు పండుగ హరీష్ ముదిరాజ్,ఉపాధ్యక్షులు నిమ్మల కుమారస్వామి యాదవ్,టిఆర్పి జిల్లా కార్యదర్శి చిర్ర వీరస్వామి, చంద్రశేఖర్,ప్రమోద్, చిక్కుడు నాగేష్,దాసరి అశోక్,దాసరి క్రాంతి,మంద అశోక్,చాడా నరేష్ తదితరులు పాల్గొన్నారు.చివరగా యువత స్వామి వివేకానంద ఆలోచనలను జీవితంలో అమలు చేస్తూ,దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని నాయకులు ఆకాంక్షించారు.



## మల్లమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించిన

# బిఆర్ఎస్ నాయకులు....

**మన సాక్షి గొంతుక/జనవరి 12 పినపాక ప్రతినిధి.. గద్దల నాగేశ్వరరావు**

అశ్వాపురం..మండల కేంద్రానికి చెందిన బొడ్డుపల్లి మల్లమ్మ ఆదివారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు సోమవారం ఆమె నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కందుల కృష్ణార్జున రావు మాట్లాడుతూ 9 దశాబ్దాల జీవనం కొనసాగించిన మల్లమ్మ పేరుకు ఓ ప్రత్యేకత ఉందన్నారు. ఒకప్పటి అశ్వాపురం ప్రధాన సెంటర్ గా వెలుగొందిన ఈ ప్రాంతంలో నివాసం ఉంటున్న ఆమె పేరు మల్లమ్మ సెంటర్ గా ప్రాచుర్యంలోకి రావడం విశేషం అన్నారు. చిరు హొటల్ నడుపుకుంటూ జీవనాన్ని కొనసాగించిన ఆమె ఇక్కడ ఎంతోమందికి తేనీటితోపాటు అల్పాహారాలను అందించి ఆమె పేరుతోనే మల్లమ్మ సెంటర్ గా ప్రసిద్ధిగాంచిన అన్నారు. నివాళు లర్పించిన వారిలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కూరపాటి చలపతిరావు, భూక్య చందులాల్ నక్కన బోయిన పాపారావు, సుంచు రామ్మూర్తి కుమ్మరి సంఘం మండల అధ్యక్షుడు కొత్తపల్లి సత్యనారాయణ, బచ్చు స్వరాజరావు, గద్దల వెంకటేశ్వర్లు ఉన్నారు.

# ప్రజావాణికి సమయపాలన పాటించని అధికారులు..

**మన సాక్షి గొంతుక. జనవరి 12.పినపాక ప్రతినిధి.. గద్దల నాగేశ్వరరావు.** అశ్వాపురం..మండలంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి అధికారుల్లో స్పందన కరువైంది. ఉదయం 10:30 గంటలకే ప్రజావాణి కార్యక్రమం ఉన్నప్పటికీ 11:30 గంటలైన రెండు మూడు శాఖల అధికారులు తప్ప మిగతా శాఖల వారు హాజరు కాకపోవడం గమనార్హం. జిల్లా కలెక్టర్ ఆదేశాలనుసారం ప్రజా సమస్యల పరిష్కారం కోసం మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అయితే ఈ కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు సమయపాలన పాటించాల్సి ఉన్నప్పటికీ ఏ ఒక్కరు కూడా సమయానికి రాకపోవడంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అనేక సమస్యల పరిష్కారం కోసం మండల నలుమూలల నుండి మండల రెవెన్యూ కార్యాలయానికి హాజరైన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వారి సమస్యలను పరిష్కరించే అధికారి ప్రజావాణికి హాజరు కాకపోవడంతో నిరుస్తాహానికి గురయ్యారు. అధికారుల నిర్లక్ష్యంపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఇకపై ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు నిర్లక్ష్యం వహించకుండా సమయపాలన పాటించేలా సరైన చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు




# కరుణగిరిలో మొక్కులు తీర్చుకున్న ఎస్సీ కాలనీ టిఆర్ఎస్ కార్యకర్తలు





మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్బోనకల్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో తమ మద్దతుతో సర్పంచ్ అభ్యర్థి బానోతు జ్యోతి ఘన విజయం సాధించడంతో ఆనందోత్సాహాల్లో మునిగిన ఎస్సీ కాలనీవాసులు ఖమ్మం కర్ణగిరి చర్చిలో ప్రత్యేక మొక్కు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్నికల్లో విజయం సాధించిన నేపథ్యంలో దేవునికి కృతజ్ఞతలు తెలియజేస్తూ భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనా కార్యక్రమాలు నిర్వహించి,గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమం,శాంతి సౌభ్రాతృత్వాలు కొనసాగాలని ఆకాంక్షించారు.నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధి ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేసి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించాలని ప్రార్థించారు.ఎస్సీ కాలనీవాసులు కుటుంబ సభ్యులతో కలిసి పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ మొక్కు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.గ్రామంలో ఐక్యత,సామరస్యం నెలకొని ఉన్నదానికి ఈ కార్యక్రమం నిదర్శనంగా నిలిచిందని పలువురు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బోనకల్ గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి ఉపసర్పంచ్ కొండ పాల్గొని ప్రత్యేక ప్రార్థన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం మరియు మా గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన ఎస్సీ కాలనీవాసులకు ధన్యవాదాలు తెలియజేశారు. బోనకల్ గ్రామ ప్రజల ఆశలను నిరాశ పరచకుండా గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం అనంతరం కాలనీవాసులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ గ్రామంలో అభివృద్ధి పనులు వేగంగా చేపట్టాలని కొత్త ప్రజాప్రతినిధిని కోరారు. ఎన్నికల అనంతరం శాంతియుత వాతావరణంలో నిర్వహించిన ఈ మొక్కు కార్యక్రమం గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమంలో మూడవ వార్డు మెంబర్ అంతోటి శ్రీను,ఆరవ వార్డ్ మెంబర్ అంతోటి సునీత, పదకొండవ వార్డు మెంబర్ ఉప్పర శ్రీను మరియు బోనకల్ గ్రామ ఎస్సీ కాలనీవాసులు కుటుంబ సభ్యులతో కలిసి అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# అందరి సహకారంతో గ్రామం అభివృద్ధి చేస్తా

**వివిఎస్ఆర్ నగర్ గ్రామ సర్పంచ్ గోడుగు రేణుక కమలకర్**

**మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం** జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని, వివిఎస్ఆర్ నగర్ గ్రామపంచాయతిలో పంచాయతీ కార్యదర్శి రూబినసూల్తాన ఆద్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ప్రజలతొ పలు సమస్యలు గురించి చర్చించారు. ఈ సందర్భంగా వివిఎస్ఆర్ నగర్ గ్రామ సర్పంచ్ గొడుగు కమలకర్ మాట్లాడుతూ ప్రజలందరి సహకారంతో గ్రామం అభివృద్ధి కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా నా దృష్టికి తిసుకొని వచ్చి సమస్య పరిష్కారం చేసుకోవాలిని కొరారు.గ్రామ అభివృద్ధిలో పాలుపంవుకోవాలని అందరి సహకారంతో అభివృద్ధి చేసుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఉత్కం వెంకట్రాం సంతోష,వార్డు సభ్యులు బోడ్డు యాదయ్య, చావన్ జెహింద్,చింతల శ్రీనివాస్,పుట్ట మహేష్,అంగన్వాడి టిచర్ హజీర, గ్రామస్థులు గోడుగు కనకరావు పండుగ సుదకర్,వంగ సురేందర్ రెడ్డి,వెంకట్డాం చంద్రమౌళి,సనాదిరామచంద్రం,బండిసంజీవరెడ్డి,గోడుగు నవీన్,చావన్ పరమేష్ ,కాలియా బుచ్చాలు,రిపోష్ తదితరులు పాల్గొన్నారు

### కేంద్ర ప్రభుత్వ నిరంకుశ విధానాలపై పోరాటాలకు

# ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలి



మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ ప్రజల హక్కులను, రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ కార్పొరేట్ శక్తులకు లక్షల కోట్ల రాయితీలను ఇస్తూ ప్రజల నోటికాడి కూడును కాళ్లదన్నుతుందని కేవీపీస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి కోటేష్ లు ఆరోపించారు. కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక రైతు వ్యవసాయ కూలీల ప్రజా వ్యతిరేక విధానాలపై ఉమ్మడి సంఘాల ఆధ్వర్యంలో లేబర్ కోడ్ లు, వి బి జి రామ్ జి చట్టం, జాతీయ విత్తన చట్టం, విద్యుత్ సవరణ బిల్లుల రద్దు చేయాలని డిమాండ్ తో దేశవ్యాప్త ఉద్యమంలో భాగంగా ప్రచార జాతాను నిడమానూరు మండల కేంద్రంలో సిఐటియూ మండల కన్వీనర్ కోమండ్ల గురవయ్య, రైతు మండల కార్యదర్శి సంఘం నల్లబోతు సోమయ్య లతో కలిసి ప్రారంభించి అనంతరం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యస్ యఫ్ ఐ జిల్లా అధ్యక్షులు అకారపు నరేష్, డి వై యఫ్ ఐ జిల్లా నాయకులు మల్లికాంతి చంద్రశేఖర్,సీఐటీయూ మండల నాయకులు వింజమూరి శివ,డి వై యఫ్ ఐ మండల అధ్యక్షులు వేంపటి మహేష్,బొడ్డు లింగయ్య, నడ్డి నాగరాజు, లెంకలపల్లి పరిపూర్ణచారి,సీ ఐ టి యూ నాయకులు గుత్తా శ్రీనివాస్ రెడ్డి,కోమాండ్ల ఆంజనేయులు, వెంకటమ్మ, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ గృహ జ్యోతి మాఫీ పత్రాలు లబ్ధిదారులకు అందజేసిన

# జిల్లా ఫోరం ఉపాధ్యక్షులు చంద్రం కృష్ణ గౌడ్

మెదక్ జిల్లా ప్రతినిధి మన సాక్షి జనవరి 12 నర్సాపూర్ నియోజకవర్గ కౌడిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయ భవనంలో సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు, జిల్లా ఉపాధ్యక్షులు చంద్రం కృష్ణ గౌడ్ గారు మరియు వార్డు సభ్యులు గ్రామ పెద్దలు ఎలక్ట్రికల్ ఏఈ మరియు గ్రామ పెద్దల సమక్షంలో ఇందిరమ్మ గృహజ్యోతి మాఫీ పత్రాలు లబ్ధిదారులకు చంద్రం కృష్ణ గౌడ్ చేతుల మీదుగా ఇవ్వటం జరిగింది

# బుజరంపేట్ క్రికెట్ టోర్నమెంట్ సీజన్--3 ఘన ప్రారంభం



**మెదక్ జిల్లా ప్రతినిధి మనసాక్షి జనవరి 12** మెదక్ జిల్లా, కౌడిపల్లి మండలంలోని బుజారంపేట్ గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామ యువత ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ సీజన్--3 ను ఘనంగా ప్రారంభించారు. ఈ టోర్నమెంట్ గ్రామీణ స్థాయిలో క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో నిర్వహించబడుతోంది.ఈ టోర్నమెంట్లో మొత్తం ఐదు టీములు పాల్గొంటున్నాయి. ప్రతి మ్యాచ్ ఉత్సాహభరితంగా సాగుతూ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. యువత తమ ప్రతిభను ప్రదర్శిస్తూ క్రీడాస్ఫూర్తితో పోటీపడుతున్నారు.ప్రారంభోత్సవ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, యువజన నాయకులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడల్లో ప్రతిభ చూపాలని ఆకాంక్షించారు.టోర్నమెంట్ నిర్వాహకులు మాట్లాడుతూ, ఈ పోటీలు పూర్తిగా నియమ నిబంధనలతో నిర్వహించబడతాయని, ఆటగాళ్లు క్రీడాస్ఫూర్తిని కాపాడాలని సూచించారు. టోర్నమెంట్ చివర్లో విజేతలకు మరియు రన్నరప్లకు ఆకర్షణీయమైన బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పట్లోళ్ల శ్రీనివాస్ ఉప సర్పంచ్ కౌడిపల్లి గోపాల్ మాజీ సర్పంచ్ వనజ శ్యాంసుందర్రావు నాయికోటి లింగం, కర్నె జగన్మోహన్ రెడ్డి, సర్పంచ్ రవళిక రమేష్ ఉప సర్పంచ్ చందర్ గ్రామ యువకులు, పెద్దలు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొని టోర్నమెంట్ను విజయవంతం చేస్తున్నారు.

# చేర్యాల మున్సిపల్ అధికారుల సమీక్ష సమావేశంలో పాల్గొన్న

## భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



**మన సాక్షి గొంతుక, కొమురవెల్లి:** సిద్దిపేట జిల్లా చేర్యాల మున్సిపల్ కార్యాలయంలో పలు అభివృద్ధి పనులపై మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశంలో పాల్గొన్న భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎన్నికల ముందు రాజకీయాలు, ఎన్నికల తర్వాత ప్రజలు వారి అవసరాల కోసం అభివృద్ధి పనులు చెప్పట్టాలని ఎంపీ చామల అన్నారు. సోమవారం చేర్యాల పట్టణంలో ఎంపీ, ఎమ్మెల్యే పర్యటించి మున్సిపల్ అధికారులతో పలు అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించి, పెద్ద చెరువు సుందరికారణ పనులను పరిశీలించారు. చేర్యాల పట్టణంలో పలు అభివృద్ధి పనులు పూర్తి చేసి ప్రజల అవసరాలు తీర్చాలని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. అమృత్ పథకం ద్వార మంజూరైన నిధులతో చేర్యాల పట్టణంలో పలు అభివృద్ధి పనులపై మున్సిపల్, నీటిపారుదలశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేసినట్లు ఎంపీ తెలిపారు. చేర్యాల పట్టణాన్ని రెవెన్యూ డివిజన్ చేయాలన్న ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరికను నెరవేర్చే దానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు కృషి చేస్తానని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు.